క్లుప్తంగా

మదర్‌థెరీసా సేవలు ఆదర్శనీయం


పేదలకు తువ్వాళ్లు, భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న డీఎస్పీ శ్రీధర్

బొబ్బిలి: మదర్‌థెరీసా సేవలు ఆదర్శనీయమని, ఆమె బాటలో అందరూ నడిచి నిరుపేదలకు తమవంతు సహాయసహకారాలు అందించాలని డీఎస్పీ పుల్లూరు శ్రీధర్ అన్నారు. స్థానిక పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో మదర్‌థెరీసా ట్రస్ట్ చైర్మన్ క్లైవ్ కూపర్ ఆధ్వర్యంలో మదర్‌థెరీసా వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం డీఎస్పీ చేతులమీదుగా 80 మంది పేదలకు భోజనం ప్యాకెట్లు, తువ్వాళ్లు అందజేశారు. కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘ అధ్యక్షుడు వి.లక్ష్మణ్‌నాయుడు, పీసీసీ సభ్యుడు ముప్వల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బలవంతంగా చందాలు వసూలు చేస్తే చర్యలు

రాజాం సిటీ: వినాయకచవితి ఉత్సవాలు సందర్భంగా బలవంతంగా చందాల వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ కె.రవికుమార్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన పట్టణాలు, పల్లెల్లో రోడ్లపై వాహనాలు నిలిపిగానీ చిన్నపిల్లలతో గానీ చందాలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిమజ్జనోత్సవాల్లో కూడా డీజే సౌండ్‌లతో ఇబ్బందులు కలిగించవద్దని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

సంతకవిటి: మండలంలోని సంతకవిటి, కాకరాపల్లి, మందరాడ, పోతులజగ్గుపేట తదితర గ్రామాల్లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయాల్లో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది పంటలు బాగా పండి, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు.

నేడు విగ్రహ ప్రతిష్ఠ..

రాజాం: మండలంలోని మొగిలివలస గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆలయంలో షిర్డీసాయి విగ్రహాన్ని బుధవారం ప్రతిష్ఠించనున్నారు. 8న విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ, అదేరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి


నాటుకోళ్ల యూనిట్‌ను పరిశీలిస్తున్న రాజాం ఏరియా కో–ఆర్డినేటర్ చిరంజీవి, ఏపీఎం చక్రపాణి

వంగర: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని రాజాం ఏరియా కో–ఆర్డినేటర్ అలుగోలు చిరంజీవి ఆకాంక్షించారు. మండలంలోని లక్ష్మీపేటలో నెలకొల్పిన నాటుకోళ్ల యూనిట్‌ను మంగళవారం పరిశీలించిన ఆయన మహిళల ఆర్థిక సాధికారితకు రుణసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ ఈ యూనిట్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే కుటీర పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట ఏపీఎం మీసాల చక్రపాణి ఉన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలు


రేగిడి: అంబఖండిలో పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన

రేగిడి: మండలంలోని అంబఖండి, ఉంగరాడ, మెట్ట అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన చేపట్టి, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ నూకాలమ్మ వివరించారు.

బొబ్బిలి: పాతబొబ్బిలిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే చేయండి

రేగిడి: గ్రామాల్లో ఫీవర్ సర్వే చేయాలని జిల్లా మలేరియా నియంత్రణ అధికారిణి వై.మణి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లతో మంగళవారం సమావేశమైన ఆమె వర్షాకాలం నేపథ్యంలో మలేరియా, డెంగీ, టైఫాయిడ్, డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా అనవసరంగా నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు.

గురుదేవో భవ..


తెర్లాం: తెర్లాంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ ఉమాలక్ష్మి, ఎంపీడీవో రామకృష్ణ

గురువులకే గురువు, భారతదేశ ప్రప్రథమ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని, వాడవాడలా ఉపాధ్యాయ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులంతా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను దుశ్శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. తన బోధనతో అజ్ఞానమనే అంధకారంను పారద్రోలి, విజ్ఞానమనే వెలుగును ప్రసాదించే వారే గురువులని, అటువంటి మహోన్నతులను సన్మానించుకోవడం మన బాధ్యత, అదృష్టంగా భావించాలని వక్తలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


రాజాం సిటీ: బొద్దాం జెడ్పీహెచ్ స్కూల్‌లో సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు


బాడంగి: పాల్తేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


తెర్లాం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-5లో గురుపూజోత్సవంలో ఐసీడీఎస్ పీఓ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి


రామభద్రపురం: సీనియర్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


బొబ్బిలి: సంస్థానం ఉన్నత పాఠశాలలో టీచర్స్ పదాక్షర రూపంలో కూర్చొన్న విద్యార్థులు


బాడంగి: శాఖా గ్రంథాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న దృశ్యం


రాజాం: పెనుబాక పాఠశాలలో సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు


వంగర: ఎంఈవో దుర్గారావును సన్మానిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు


వంగర: సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ పద్మ, ఉపాధ్యాయులు


సంతకవిటి: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీపీ మంజు


సంతకవిటి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


రేగిడి: పోలీస్‌స్టేషన్‌లో గురువులను సత్కరిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాసరావు తదితరులు


రేగిడి: ఎమ్మార్పీ కార్యాలయ ఆవరణలోని సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న తహశీల్దార్ కల్యాణ చక్రవర్తి

పథకాలతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగు


పి.వెంకంపేటలో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

• 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బాడంగి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని పి.వెంకంపేట, జి.కె.ఆర్.పురం గ్రామాల్లో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు పి.వెంకంపేట నుంచి జి.కె.ఆర్.పురం గ్రామ అడ్డురోడ్డు కావాలని ఆయనకు తెలపగా, సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పేదప్రజల కొనుగోలు శక్తిని పెంచడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని, అన్ని వర్గాలకు మేలు జరిగేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరు దేశానికే ఆదర్శమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా డీబీటీ విధానం ద్వారా పథకాల నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చేర్చడంతో ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరగలేదన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో అయితే ఆ పార్టీ నాయకులు, ఆ పార్టీ జన్మభూమి కమిటీల సభ్యుల సిఫార్సులు లేనివే పథకాలు వచ్చేవి కావన్నారు. ఇప్పుడు అలా లేదన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో పార్టీ బొబ్బిలి మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

• వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


రాజాం: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

రాజాం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సంబంధించి, రూపొందించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కలిసి మంగళవారం ఆవిష్కరించారు. రాజాం పట్టణంలోని చీపురుపల్లి రోడ్డులో ఉన్న నిర్మల ఆయిల్‌మిల్లు మైదానంలో ఈ నెల 6 నుంచి 14వ తేదీ వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొనాలని ప్రభోద సేవాసమితి– ఇందూ జ్ఞానవేదిక, బొద్దాం శాఖ సభ్యులు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం టౌన్, రూరల్, రేగిడి, వంగర మండలాల కన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, వి.జగన్మోహనరావు, కె.సుదర్శనరావులు, వంగర ఎంపీపీ యు.సురేష్‌ముఖర్జీ, వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వై.వెంకటేష్, రాజాం జెడ్పీటీసీ బి.నర్సింహులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.


సంతకవిటి: ఆకట్టుకున్న విద్యార్థుల గోపీకృష్ణుల వేషధారణలు

సంతకవిటి: మండలంలోని పలు పాఠశాలల్లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వేసిన గోపీకృష్ణుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

రాజాం: స్థానిక పట్టణంలోని సారధి సచివాలయం పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కంబాల జోగులు మంగళవారం భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో ఇందిరమ్మకాలనీ, సారధి రోడ్డులలో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు సీసీ డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నామని మున్సిపల్ ఏఈ పి.వెంకట్ తెలిపారు. రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు ప్రారంభించామని, ప్రస్తుతం రూ.7 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం పట్టణ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, దూబ గోపాలం, కిలారి శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ నాగరాజు, ఏఈ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఇందిరమ్మకాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ఓటరు సర్వేకు సహకరించండి


ఆల్ పార్టీ నేతలతో చర్చిస్తున్న ఆర్‌డీవో శేషశైలజ

బొబ్బిలి: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పక్కాగా ఓటరు సర్వే చేపట్టేందుకు సహకరించాలని ఆర్‌డీవో పి.శేషశైలజ కోరారు. ఇదే విషయమై స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో మంగళవారం సమావేశమైన ఆమె ఇంటింటికీ ఓటరు సర్వేకు వచ్చిన బీఎల్‌వోలకు ఓటరు సమాచారంపై ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసి, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారయ్యేలా చూడాలన్నారు. అనంతరం కొత్త పోలింగ్‌బూత్‌ల ఏర్పాటుపై చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, ఎన్నికల డీటీ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఓటరు సర్వేలో భాగంగా పోలింగ్‌స్టేషన్-50లో ఓటరు దరఖాస్తులు, ఓటరు జాబితాలోని తప్పొప్పులను తహసీల్దార్ రాజేశ్వరరావు పరిశీలించారు.

కొత్త పింఛన్ల అందజేత


బొబ్బిలి: లబ్ధిదారుకు పింఛన్ నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు


కొప్పరలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఎంపీటీసీ సన్యాసినాయుడు

వంగర: మండలంలోని కొప్పర గ్రామంలో కొత్తగా కొంతమందికి మంజూరైన పింఛన్లను ఎంపీటీసీ కిమిడి సన్యాసినాయుడు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీదేనని, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే పార్టీని మళ్లీ గెలిపించాలని కోరారు.

ఆస్పత్రికి వెళ్లి..

రాజాం సిటీ: విశాఖపట్నంలో ఉంటున్న మండలంలోని బొద్దాం గ్రామానికి చెందిన బూసి రాములమ్మ వద్దకు వలంటీర్ బి.వెంకటరావు మంగళవారం వెళ్లి, పింఛన్ అందజేశారు.

బొబ్బిలి: మండలంలోని గొల్లపల్లిలో 10, 11వ వార్డుల్లో కొత్తగా మంజూరైన పింఛన్లను మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు చేతులమీదుగా పలువురికి మంగళవారం అందజేశారు.

గరికిపాడులో 'ఫ్యామిలీ డాక్టర్'

సంతకవిటి: మండలంలోని గరికిపాడులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి యు.నాగేంద్రప్రసాద్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి, విద్యార్థులకు ఆరోగ్య సలహాలు, సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.


విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి నాగేంద్రప్రసాద్

ఘనంగా జెడ్పీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

రాజాం: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ కలిసి కేక్ కట్ చేసి, హ్యాపీ బర్త్‌డే అంటూ జెడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, డాక్టర్ తలే రాజేష్, వైఎస్సార్ సీపీ రాజాం టౌన్, రూరల్, రేగిడి, వంగర మండలాల కన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, వి.జగన్మోహనరావు, కె.సుదర్శనరావులు, వంగర ఎంపీపీ యు.సురేష్‌ముఖర్జీ, వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వై.వెంకటేష్, రాజాం జెడ్పీటీసీ బి.నర్సింహులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షులు వి.చిన్నంనాయుడు, వి.విజయ్‌కుమార్, రాజాం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకల్లో ఎంపీపీ భోగి గౌరి, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు కలిసి, కేక్ కట్ చేసి, జెడ్పీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి టి.మధుసూదనరావు, మండల జేసీఎస్ కన్వీనర్ ఎం.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బర్త్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు కేక్ కట్ చేసి, జెడ్పీ చైర్మన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షుడు సీహెచ్ రామకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండల కేంద్రంతో పాటు పెరుమాళిలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జెడ్పీటీసీ గర్బాపు లూర్దు కేక్ కట్ చేసి, శ్రీనివాసరావుకు బర్త్ డే విషెస్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.బాబ్జీరావు, వైస్ ఎంపీపీ సీహెచ్ సత్యనారాయణ, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బి.శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్ బి.అప్పలనాయుడు, పార్టీ మండల సీనియర్ నాయకులు ఎం.జగన్నాథం, జి.రామారావు పాల్గొన్నారు.


రాజాం: జెడ్పీ చైర్మన్ బర్త్ డే సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్


బాడంగి: మండల పరిషత్ భవనంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గౌరి, జెడ్పీటీసీ రామారావు


రామభద్రపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ లక్ష్మణరావు


తెర్లాంలో కేక్ కట్ చేసి, జెడ్పీ చైర్మన్‌కు బర్త్ డే విషెస్ చెబుతున్న ఎంపీపీ ఉమాలక్ష్మి, జెడ్పీటీసీ లూర్దు, తదితరులు


రాజాం: పాగిరి లెప్రసీ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


బొబ్బిలి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ బర్త్ డే వేడుకలు

రాజాం: విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బర్త్ డే సందర్భంగా వైఎస్సార్ సీపీ యువ నాయకులు ఎం.హరి, కె.సతీష్, ఎల్.గణేష్, వై.చిన్న, డి.అమర్ తదితరులు కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాగిరి లెప్రసీ ఆస్పత్రిలో శ్రమదానం చేయడంతో పాటు అక్కడి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

బొబ్బిలి: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పట్టణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, శంబంగి వేణుగోపాలనాయుడు, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్లు కేక్ కట్ చేసి, శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎయిమ్స్ ఫర్ సేవా ఆశ్రమంలో మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో అనాథ విద్యార్థులకు అన్నదానం చేశారు.

ముగిసిన వారాల పండగ

బొబ్బిలి: పాతబొబ్బిలిలో దేశతల్లి, సరేపోలమ్మ వారాల పండగ మహోత్సవాలు మంగళవారం ముగిశాయి. భక్తులు ఆయా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు.

సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

తెర్లాం: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని బాడంగి ఐసీడీఎస్ పీవో కె.రాజ్యలక్ష్మి సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–2ను మంగళవారం సందర్శించిన ఆమె ప్రీస్కూల్ నిర్వహణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద టీహెచ్‌ఆర్ పంపిణీ, రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు.